# నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా బి రాహుల్



**భద్రాచలం, 25 జూన్, ప్రజాజ్యోతి:** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా బి. రాహుల్ బాధ్యతలు స్వీకరించారు. మంగళ వారం నాడు సాయంత్రం పి ఓ చాంబర్లో ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 2020 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన నేను 10వ తరగతి వరకు దయానంద విద్యా మందిర్ నారాయణపేట జిల్లాలో చదివానని, ఇంటర్మీడియట్ హైదరాబాదులో ని మాదాపూర్ చైతన్య కాలేజీలో పూర్తి చేశానని,బీటెక్ వరంగల్ లోని నీట్ ఈ ఈ ఈ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేశానని అన్నారు. అనంతరం హైదరాబాదులో క్యాంపస్ ప్లేస్మెంట్లో ఓ ప్రైవేట్ కంపెనీలో నాలుగేళ్లు ఉద్యోగం చేశానని, ఎన్ పి డి సి ఎల్ లో ఏఈ గా అవకాశం రావడంతో 2016 లో చేరానని, తన మిత్రుడు సూచనతో ఎన్పీడీసీ ఎల్ లో ఏఈ ఉద్యోగానికి

మిగతా 2 లో..

ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 26 | జూన్ | 2024 | పేజీలు : 6

- అధికారం ఎవరిదైనా పెత్తనం వారిదే..
- దళితుల భూముల్ని దోచుకున్న వైనం
- రాజకీయాలను అడ్డుపెట్టుకొని ఇసుక దందాలు..
- ప్రాజెక్టులు ఏవైనా గుత్తేదారులు మాత్రం వారే..
- ఎన్నో వ్యాపారాలకు బినామీలుగా ఉంటూ కోట్లకు పడగలెత్తారు

# ఏజెన్సీలో... పెత్తందారీ వ్యవస్థ




■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

**పూర్వం బ్రిటీష్ వారి పరిపాలన లో కొందరు భూస్వాములు, జమీందారులు వల్ల పెత్తందారీ వ్యవస్థ కొనసాగుతూ ప్రజలు అనేక ఇబ్బందులు చవిచూశారు. నేడు ఏజెన్సీలో ఇప్పటికీ కొందరు సామాజిక పలుకుబడి, ఆర్థిక బలంతో విచ్చలవిడిగా ప్రభుత్వ ఆస్తులను, ప్రజలను దోచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వారి సామెతగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో మేము ఉంటామని సవాళ్లు చేస్తూ పెత్తనం చెలాయిస్తున్నారు.**

2 లో



# ఆటో బోల్తా... 16 మందికి గాయాలు

**క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు**

**పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**





**కొత్తగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి:** లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తాపడి 16 మంది కూలీలకు గాయాలయ్యాయి, వీరిలో బొర్రా వీరబాబు, కోరం పార్వతి, చింత సుజాత, మూలకం ఉమ అనే నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీదేవిపల్లి మండలం చింతపెంటిగూడెం గిరిజన గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మైలారం గ్రామపరిధిలోని పొలాల్లో కూలిపనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న

మిగతా 2 లో..

# జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలు

**శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




4 లో

## నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా బి రాహుల్




(మొదటి పేజీ తరువాయి)

రెండేళ్లు సెలవు పెట్టి ఢిల్లీలో 2018 ఆగస్టు నుంచి 13 నెలలపాటు సివిల్స్ కు కోచింగ్ తీసుకున్నానని ,2019లో పరీక్షరాసి తొలిసారి సివిల్స్ కి ఎంపిక అ-య్యానని, సివిల్స్ లో 272వ ర్యాంకు వచ్చిందని, నారాయణపేట జిల్లా నుంచి సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందానని ఆయన అన్నారు. కొంతకాలం ఖమ్మం జిల్లాలో శిక్షణ కలెక్టర్గా పని చేశానని, 11 సెప్టెంబర్ 2022 నాడు మంచిర్యాల జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా నియమించబడి విధులు నిర్వహిస్తూ, ఐటీడీఏ పీవో గా మంగళవారం బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. నా యొక్క తల్లి శశికళ, తండ్రి నరసింహులు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందారని, నా యొక్క సోదరి అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారని అన్నారు. ఐటీడీఏ పీవో గా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన రాహుల్ను సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గతంలో శిక్షణ కలెక్టర్గా ఖమ్మంలో పనిచేసినప్పుడు ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలపై కొంత అవగాహన ఉందని, ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించి, గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పని చేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుండాలని ముఖ్యంగా విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ఐటిడిఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు సిబ్బంది విధులు పట్ల మాత్రం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పీవోగా విధులలో జాయిన్ అయినా ఆయనకు యూనిట్ అధికారులు సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఎస్. ఓ సురేష్ బాబు, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వర్ రాజు, ఏసీఎంవో రమణయ్య, ఏడి భాస్కర్, ఎఫ్ డి సి అశోక్ ,జేడిఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ,డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏటిడిఓ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో బోల్తా... 16 మందికి గాయాలు

(మొదటి పేజీ తరువాయి)

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని క్షతగ్రాత్రులను పరామర్శించారు, ఘటనపై ద్రిగ్భాంతి వ్యవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమని, ప్రాణాపాయం సంభవించకపోవడం ఒకింత మంచి పరిణామమని అన్నారు. ప్రభుత్వ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మెరుగైన చికిత్స అవసరమున్న క్షతగ్రాత్రులను ఇతర ఆస్పత్రికి రెఫర్ చేయాలను సూచించారు, ప్రభుత్వం నుంచి బాధితులకు పరిహారం అందించాలని కోరారు. క్షతగ్రాత్రులను పరామర్శించినవారిలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు భూక్య దస్రు, దీటి లక్ష్మీపతి, కోడి లింగయ్య తదితరులు వున్నారు.

# ఏజెన్సీలో పెత్తందారీ వ్యవస్థ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జూన్ 25, ప్రజాజ్యోతి**

వివరాల్లోకి వెళితే పినపాక మండలంలో ముగ్గురు గుత్తేదారుల హవా కొనసాగుతోంది. భూ సెటిల్మెంట్ల నుండి ఇసుక దందాలు, ప్రాజెక్టులలో కాంట్రాక్టులు అన్ని వీరి హస్తగతం చేసుకొని ఏజెన్సీలో చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకొని బినామీల అవతారం ఎత్తి వ్యాపారాలు చక్కపెట్టుకుంటున్నారు. ఈ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాల వలన ఆస్తుల క్రయ విక్రయాలకు రిజిస్ట్రేషన్ లేకపోవడంతో సంపాదించిన నల్లధనంతో మైదాన ప్రాంతాలలో స్థలాలు, భవనాలు కొనుగోలు చేస్తున్నారు. ప్రతి వ్యాపారం వెనుక వీళ్లే సూత్రధారులుగా ఉంటూ గిరిజన ప్రజలను అందలం ఎక్కనివ్వకుండా పెత్తందారీ వ్యవస్థ కొనసాగిస్తున్నారు.



గతంలో దళితులకు ఇచ్చిన ఇనాం భూములను సైతం వారికి దక్కకుండా డబ్బుల ఆశ చూపి భూ బదలాయింపులు జరిపి నకిలీ పత్రాలు సృష్టించి బడా బాబులు దారాదత్తం చేసుకున్నారనేది జగమెరిగిన సత్యం. ఇలా ఇప్పటికీ ఈ ప్రాంతంలో అగ్రవర్ణాల పెత్తనం కొనసాగుతూనే వస్తుంది. మద్యం సిండికేట్లు, బిటిపిఎస్ సీతారామ ప్రాజెక్టు, పంచాయతీ రాజ్, సొసైటీ ఇసుక ర్యాంపులు, ఇలా చెప్పుకుంటూ పోతే ఏజెన్సీలో ప్రతి కాంట్రాక్ట్ వర్క్ లో వీరి హస్తం లేనిదే కాంట్రాక్టు పనులు జరగడం లేదు. అంతేకాక ట్రైబల్ సొసైటీల ద్వారా గిరిజనులకు కేటాయించే యంత్రాలను (జేసీబీలు), వాహనాలను గిరిజనుల పేరిట తీసుకుని వారికి నయానో భయానో ముట్టజెప్పి సొమ్ముకుడిది సోకొకడిది అనే చందంగా వ్యవహరిస్తున్నారు. ఇక రాజకీయాల విషయానికి వస్తే మొదటి నుండి అగ్రవర్ణాల పెత్తనం సర్వసాధారణమై పోయింది. ప్రతి పార్టీలోనూ వారి సామాజిక వర్గానికి చెందిన వారినే అందలం ఎక్కించడం కోసం రాష్ట్ర మంత్రులతో పైరవీలు చేయిస్తూ పదవులు తీసుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇలా ప్రతి రంగంలోనూ గిరిజనులకు అన్యాయమే జరుగుతుంది. దీన్నిబట్టి చూస్తే ఇంకా ఏజెన్సీ ప్రాంతం పెత్తందారీ వ్యవస్థలో కొట్టుమిట్టాడుతూనే ఉంది.

## పాఠ్యపుస్తకాలు - యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి:**


కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, పుస్తకాలు, దుప్పట్లు మరియు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ



చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం జడ్పిటిసి తెల్లం సీతమ్మ, ఎంపిపి రేసు లక్ష్మి, మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిపాత్రలే మంచివి

**ఏ ఇంటి వంటగదిలో చూసినా స్టీలు, అల్యూమినియం పాత్రలతోపాటు నాన్‌స్టిక్ పాత్రలు దర్శనమిస్తాయి. ఇక సంప్రదాయ మట్టిపాత్రలు వంటకోసం అంతగా వాడటం లేదనే చెప్పాలి. కొంతమంది మాత్రం ఆరోగ్య కారణాలతో మళ్లీ మట్టిపాత్రలకు మళ్లుతున్నారు. ఇటీవల భారతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) కూడా నాన్‌స్టిక్ కంటే సంప్రదాయ పాత్రలే వంటకు సురక్షితమని పేర్కొన్నది. ఈ దిశగా తాజాగా "భారతీయులకు ఆహార మార్గదర్శకాలు" జాబితా విడుదల చేసింది. ఇందులో మనం వంటకు ఉపయోగించదగ్గ పాత్రల స్వభావాన్ని ఎన్ఐఎన్ వివరించింది. వాటి వివరాలు...**



**మట్టిపాత్రలు పర్యావరణ హితం**


కొత్త మార్గదర్శకాల్లో ఎన్ఐఎన్.. మట్టిపాత్రలను వంటకు వినియోగించడం వల్ల కలిగే మేలు, భద్రతలను గురించి వివరించింది. మట్టిపాత్రల్లో వండటం వల్ల వంట పర్యావరణ హితంగా సాగుతుంది. నూనె తక్కువగా అవసరం అవుతుంది. పైగా మట్టిపాత్రలకు పోషకాలను పట్టి ఉంచే సామర్థ్యం ఎక్కువ.

**నాన్‌స్టిక్‌కు నో**

నాన్‌స్టిక్ ప్యాన్‌ల వినియోగం గురించి, లోహాలు, స్టీలు, గ్రానైట్ పాత్రల గురించి కూడా ఎన్ఐఎన్ వివరాలను అందించింది. నాన్‌స్టిక్ ఫ్రయింగ్ ప్యాన్లలో వంట ఏమేరకు మంచిదనే దాని గురించి చర్చ చాలా ఏండ్లుగా సాగుతున్నది. వీటిని వాడుతున్నప్పుడు ఉష్ణోగ్రత 170 డిగ్రీలకు మించకుండా చూసుకోవాలి. ఒకవేళ నాన్‌స్టిక్ పాత్రల కోటింగ్ చెరిగిపోతే వాటిని వాడకూడదు. వీటిని శుభ్రపర్చుకోవడం కూడా చాలా జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. అందువల్ల నాన్‌స్టిక్ కంటే సంప్రదాయ పాత్రలే వంటకు మంచివి.

**రుచి.. పోషకాలు.. తాజాదనం**

మట్టిపాత్రలు మనదేశంలో మారుమూల ఊళ్లలో కూడా సరసమైన ధరలకే దొరుకుతాయి. అయినా, ఒకప్పుడు భారతీయులు చాలావరకు మట్టిపాత్రల్లోనే



వంటలు చేసుకున్నారు. కాలమాన పరిస్థితుల్లో ఆ సంప్రదాయం కనుమరుగవుతూ వచ్చింది. కానీ, మట్టిపాత్రల్లో వండితే రుచికి రుచి %ొ% పోషకాల నష్టం కూడా ఉండదు. నూనె అవసరం తక్కువగా ఉంటుంది. ఇవి ఆల్కలిన్ (క్షార) గుణాన్ని కలిగి ఉంటాయి. కాబట్టి ఆమ్ల గుణం కలిగిన పదార్థాలనూ వీటిలో వండుకోవచ్చు. పొరలుపొరలుగా ఉంటాయి కాబట్టి మట్టిపాత్రల్లో ఆహార పదార్థాలు చాలాసేపటి వరకు తాజాగా ఉంటాయి.

**గ్రానైట్ మంచిదే**

నాన్‌స్టిక్ ప్యాన్లతో పోలిస్తే గ్రానైట్ పాత్రలు చాలావరకు సురక్షితమైనవని ఎన్ఐఎన్ పేర్కొన్నది. అయితే, వీటిని కూడా టెఫ్లాన్ కోటింగ్ లేనివే ఎంచుకోవాలి.

**లోహాల్లో ఆమ్లం..!**

చింతపండు, నిమ్మరసం లాంటి ఆమ్లగుణం కలిగిన ఆహార పదార్థాలను అల్యూమినియం, ఐరన్, అన్‌లైన్‌డ్ కంచు, రాగి పాత్రల్లో నిల్వ ఉంచడం అంత సురక్షితమైన విధానం కాదు.

**స్టీలు ఎంతో సులువు**

స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రల్లో వంట కూడా మంచిదేనట. వీటిని ఉపయోగించడం, శుభ్రపర్చడం కూడా ఎంతో సులువు.

# ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలి

ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలి

అధిక ఫీజు వసూళ్లను కట్టడి చేయాలి

అనుమతులు లేని విద్యాసంస్థలను నిలిపివేయాలి

విద్య హక్కు చట్ట ప్రకారం 25 శాతం విద్యార్థుల ప్రవేశాలకు అనుమతించాలి

మణుగూరు జేఏసీ నాయకులు డిమాండ్



**మణుగూరు, జూన్ 25, ప్రజాజ్యోతి**

మణుగూరు మండలంలో విద్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నిర్ధారించడం కొరకు, కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు ప్రకటించి బహిర్గతం చేయాల్సి ఉన్నది. కానీ ఆ విధంగా కమిటీ ద్వారా కానీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఫీజులు నిర్ణహించకుండానే ప్రైవేట్ పాఠశాల యజమానులు వారికి ఇష్టం వచ్చిన విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేయుచున్నారు. విద్యా సంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు కావలసిన క్రీడా మైదానం, గ్రంథాలయం, సురక్షిత త్రాగునీరు, తగిన బోధన సిబ్బంది, బోధన సామాగ్రి, తదితర వంటి సదుపాయాలు లేకుండా కూడా.. అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు అటువంటి విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకుని అత్యధిక ఫీజులు వసూలను కట్టడి చేసి, విద్యార్థులకు విద్యాసంస్థలు నాణ్యమైన బోధన, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా స్థానిక తహశీల్దార్, నిరంతర పర్యవేక్షణ చేయగలరని మనుగు జేఏసీ కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యాహక్కు చట్టం, నిబంధనల ప్రకారము ఉచితంగా విద్యను అందించే కోటాలో, ఏజెన్సీ ప్రాంతంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యను గిరిజనుల కు పూర్తిగా ఉచితంగా అందించాలని ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో సదరు విద్యాసంస్థలు విఫలం అయినాయి. కావున ఇప్పటికైనా నిరుపేద గిరిజనులకు విద్యా హక్కు చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో 100% ప్రవేశాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకుని విద్యా హక్కు చట్టం ప్రతిష్టంగా అమలు చేస్తూ, అత్యధిక ఫీజులు వసువులను కట్టడి చేయగలరని స్థానిక తహశీల్దార్ కు మణుగూరు జేఏసీ నాయకులు వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎంపిడిఓ ను కలిసి, మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పెసా గ్రామసభ అనుమతి తప్పనిసరిగా స్వీకరించాలని. పంచాయితీ లోని పలు గ్రామాభివృద్ధి లో భాగంగా పెసా చట్టాన్ని అమలు చేస్తూ.. ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక పెసా కమిటీలను ఆహ్వానిస్తూ.. భాగస్వాములను చెయ్యాలని, గ్రామాల్లోని 1/70 చట్టానికి విరుద్ధంగా, పలు భూ బదలాయింపులు, రియల్ ఎస్టేట్ మాఫియా, బహుళ అంతస్తులకు, కబ్జా చేసిన ప్రభుత్వ భూములకు, విచ్చలవిడిగా ఇంటి పన్నులు.. కరెంట్ మీటర్లు.. ఇస్తూ, పలు వెంచర్లకు సహకరిస్తూ.. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని. ఇట్టి అక్రమాలపై ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని, అలా ఇస్తూ అధికార దుర్వినియోగం చేపడితే, భారీ ఎత్తున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని, సంబంధిత అధికారులను జేఏసీ కమిటీ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. సంబంధిత అధికారు, ఎంపిడిఓ, ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి, పూర్తి స్థాయిలో సహకరిస్తామని, చట్టాలను గౌరవిస్తూ.. పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. మణుగూరు జేఏసీ అధ్యక్షుడు సోడె రవి కుమార్ దొర, ఉపాధ్యక్షులు పూనెం రమేష్, ఇర్ప రవి కుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, జేఏసీ కార్యదర్శి పూనెం నాగరాజు, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జ జ్యోతి బసు, కృష్ణ, నరేష్, కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత పరీక్షప్రశ్నపత్రాలను తెలుగు, ఇంగ్లీష్ భాషలో అందించాలి



**మణుగూరు రూరల్, జూన్ 25, ప్రజాజ్యోతి**

కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం నిర్వహించే ప్రతి అంతర్గత పోస్ట్ కు సంబంధించిన పరీక్ష పత్రాలను తెలుగు, ఇంగ్లీష్, మరియు ఉర్దూ భాషలలో నిర్వహించాలని కోరుతూ ఏరియా యస్ఓ టూ జియం శ్యామ్ సుందర్ గ మణుగూరు ఏరియా టిబిజికెయస్ నాయకులు నాగెల్లి వినతి పత్రాన్ని అందజేశారు. యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసిన సమయంలోనే ఎలాంటి సిలబస్ అడుగుతారో తెలియజేయడం వల్ల కార్మికుడి విలువైన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా నైపుణ్యత, సమర్థతతో కూడిన కార్మికులు సంస్థకు అందుతారని దానివల్ల నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ఆయన తెలిపారు. ఈపి ఆపరేటర్ టెస్ట్ లో వ్రాత పరీక్ష కు 25 మార్కులు కేటాయించడం జరిగిందని ఆ మార్కులను ప్రత్యేక కాలములో చూపించే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని తెలిపారు. విభాగాల వారీగా మార్కులు తెలియజేయడం వల్ల కార్మికుడు ఎక్కడ తన నైపుణ్యాన్ని కోల్పోయినాడో తెలుసుకొని రానున్న రోజుల్లో జరిగే ప్రతిభా పరీక్షలకు తప్పులు చేయకుండా సరిదిద్దుకోవడానికి ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా నందు అంతర్గత పోస్ట్ లకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు అందించాలని తద్వారా సంస్థకు మేలైన ప్రయోజనాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన వినతిపత్రం ద్వారా యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, ముకేష్, సుధాకర్, నాగేశ్వర రావు, మస్తాన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పట్టించుకోండి మహాప్రభో

నాలుగు సంవత్సరాల నుండి మురికి నీరులో నడక



**జూలూరుపాడు, జులై 25, ప్రజాజ్యోతి**



స్థానిక భీమ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో ఎస్టీ కాలనీలో ఏళ్ల తరబడి వర్షపు నీటిలోనే నడుస్తున్నారని మంగళవారం బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు సమస్యను పరిష్కరించండి అంటూ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రహదారిపై డ్రైనేజీ నీరు నిలిచి అద్వానంగా మారిందని , దీంతో అటువైపు రాకపోకలు చేసేవారు ఇబ్బంది పడుతున్నారని . డ్రైనేజీ లోని మురుకునీరు, వర్షపు నీరు రహదారిపైకి చేరుతున్న నీరు క్రిందకు పోయే మార్గం లేకపోవడంతో సమస్యగా మారిందని. స్థానిక పంచాయతీ వారు డ్రైనేజీల శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వహించడంతో నీరు నిల్వ ఉండడంతో దోమల సమస్య, దుర్వాసన వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు . తరచుగా ఇదే పరిస్థితినెలకొనడంతో అధికారులు, నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఇప్పటికే రాష్ట్రంలో డెంగ్యూ తీవ్రత అధికంగా ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) హెచ్చరించిందని, మారుమూల ప్రాంతమైన భీమ్లా తండా కు దీనివల్ల డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలియజేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా భరోసా వెల్ఫేర్ సొసైటీ



**మణుగూరు, జూన్ 25, ప్రజాజ్యోతి**

భరోసా వెల్ఫేర్ సొసైటీ కమిటీ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని గౌరవ అధ్యక్షులు లింగబాబు అధ్యక్షులు ఎండి అమినుద్దీన్ అన్నారు. మంగళవారం సమితి సింగారంలోని విద్యానగర్ కాలనీ లోని మడిపేద్ది నాగేష్ కుటుంబానికి 6000 రూపాయల విలువగల బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు దాతలు ఇజ్జాల రవికుమార్, సుదీప్తి దంపతుల సహకారంతో భరోసా వెల్ఫేర్ సొసైటీ కమిటీ వారి ఆధ్వర్యంలో అందించారు కుటుంబానికి ఇల్లు కూడా సరిగా లేని కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. లేవలేని ఇద్దరు దంపతులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తల్లి లేని కారణంగా ఆడపిల్లలు వారి నానమ్మను తాతయ్యను చిన్నపిల్లల చూసుకుంటున్నారు. తన తండ్రి రెక్క ఆడితేనే డొక్కాడని ఆ కుటుంబానికి సహాయమందించినందుకు ఆ కుటుంబం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆరుట్ల సురేష్ బాబు కుటుంబానికి కూడా బియ్యం నిత్యఅవసర సరుకులు భరోసా కమిటీ వారు అందించారు. ఆ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలి



**కొత్తగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి**

ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సైకిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత అన్నారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం అన్ని అంగన్వాడి సెంటర్ల పరిధిలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా, వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండె నొప్పి, పక్షవాతం, పుపూస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. కాబట్టి .,అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు సాహెరా బేగం, బండి నరసింహా అన్ని ప్రాజెక్టుల సిడిపిఓ లు , సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు హెల్త్ విజిటర్స్ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఆళ్ళపల్లి, జూన్ 25, ప్రజాజ్యోతి:**

132 కేవీ ఇల్లందు సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తు పనులకై రేపు బుధవారం సాయంత్రం 04 గంటల నుండి 06 గంటల వరకు ఆళ్లపల్లి, మండల సరఫరాకు అంతరాయం కలుగనుందని. ఆళ్లపల్లి ఏఈ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని తెలిపారు.

## కల్వర్టు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



దుమ్ముగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి

దుమ్ముగూడెం మండల సమీక్ష సమావేశానికి. భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అచ్యుతాపురం రోడ్డు కల్వర్టు పూర్తిగా ధంసమై ఉన్నందున రోడ్డుని పరిశీలించాలని పట్టుబట్టి కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, ఎంపీడీవో ఆఫీస్ నుండి కలవర్టు వరకు రోడ్డును పరిశీలిస్తూ కలవర్టు వరకు రావడం జరిగింది. ఏ చిన్న వర్షం వచ్చినా ఉన్నకాస్తంత కల్వర్టు కూడా కుంగిపోయి రాకపోకలు బంద్ అయ్యే ప్రమాదం ఉంది కనుక తక్షణమే కలవర్టు పనులు మొదలుపెట్టాలని ఏ ఎస్ పి నాయకులు కామరాజు ఎం ఎల్ ఎ ని కోరడమైనది. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు అయితే ఇప్పటికిప్పుడు కాకపోవచ్చు గాని రాకపోకలకి ఇబ్బంది కలగకుండా కల్వర్టు పనులు హామీ ఇవ్వడం జరిగింది.

## వెంకట నాగసాయి పట్ల హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



బూర్గంపహాడ్, జూన్ 25, ప్రజాజ్యోతి

మోరంపల్లి బంజర ఎస్సీ కాలనీకి చెందిన పొందు చిట్టిబాబు కుమారుడు పొందు వెంకట సాయి ఇటీవల జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ ఎం ఎం ఎస్ )లో బంజర గ్రామ ప్రభుత్వ పాఠ శాల లో చ దు వు తు న్న ఎనిమిదో తరగతి విద్యార్థి వెంకట నాగసాయి అర్హత పొందాడు. 9వ తరగతి నుండిఇంటర్ పూర్తి చేసుకునే అంత వరకు సంవత్సరానికి 12000 చొప్పున వరుసగా నాలుగు సంవత్సరములు 48 వేల రూపాయలు స్కాలర్ షిప్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ అందుతుందని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ స్కాలర్ షిప్ పొందాలంటే ప్రతి విద్యార్థి ఎయిటెడ్, స్థానికసంస్థపాఠశాలలోఏడోవ తరగతి 55శాతం, ఎనిమిదవ తరగతి 55శాతం మార్కులు తగ్గకుండా ఉండి కుటుంబ వార్షిక ఆదాయము సుమారు మూడు లక్షల రూపాయలు దాటకుండా ఉన్నట్లయితే ఈ స్కాలర్షిప్ కి దరఖాస్తు నిర్వహించుకుని ప్రకటించిన తేదీన పరీక్షలు రాస్తే మార్కులను బట్టి సెలెక్ట్ చేస్తారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు ఉపాధ్యాయుల కృషి సహకారం తో నాగసాయి. మొరంపల్లిబంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వెంకట నాగ సాయి స్కాలర్ షిప్ కు అర్హత పొందటానికి ప్రధానంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా కోచింగ్ ఇచ్చిన ఉమాదేవిలీల ఉపాధ్యాయుల కృషి మరువలేనిది అని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అంతమందిలో తన కుమారుడు ఈ స్కాలర్ షిప్ కు సెలెక్ట్ అవటం పట్ల ఎంతో ఆనందాన్ని ఉంది అని ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెబుతూ తన కుమారుడికి దీవెనలు అందించారు.

# జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలు

**జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలు**

**పోలీస్ అధికారులకు, సిబ్బందికి ముగిసిన శిక్షణా తరగతులు**

**ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి**

**శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





కొత్తగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి

కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్య క్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్ లోని అధికారులు, సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా కొత్త చట్టాల ను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ (బిఎన్ఎస్) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధ వంతంగా విధులు నిర్వహించ గలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న దనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి శిక్షణకు సంభందించి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా ఈ తరగతుల ద్వారా శిక్షణను అందించిన సిఐ ఇంద్రశేనారెడ్డి ఎస్సై రాణాప్రతాప్ లను ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎంను కలిసిన సీఐ



ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ను ఇల్లందు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇల్లందు ఏరియా లోని ఉపరితల గనుల వివరాలను జియంను అడిగి తెలుసుకున్నారు. సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణకు ఎల్లవేళలా పోలీస్ శాఖ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా కార్మిక వాడల్లో దొంగల సంచారం ఉన్నందున పోలీసులు రాత్రి సమయాలలో గస్తీని ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇల్లందు యస్ఐ సందీప్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



బూర్గంపహాడ్, జూన్ 25, ప్రజాజ్యోతి:

జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశానుసారం బూర్గంపాడు మండలం సారపాక ఏరియాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ ప్రమీల రాణి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా వ్యాధి నిరోధకత లేకుండా అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండె నొప్పి, పక్షవాతం పుపూస రక్త పోటు అంధత్వం పిత్తాశయ రాళ్లు గర్భధారణ సమస్యలు అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. కాబట్టి .అందరూ,,, సకిల్సెల్ఎనీమియాపరీక్షలుచేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ప్రాజెక్టు సిడిపిఓ ప్రమీల, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, హెల్త్ విజిటర్స్, ఏఎన్ఎంలు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శంకర్ ఆశాలు వర్కర్లు విరివిగా పాల్గొని సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టాలని ముమ్మరంగా ప్రచారం చేశారు.

## బదిలీ అధికారికి ఆత్మీయ వీడ్కోలు



ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:

సింగరేణి ఇల్లందు ఏరియాలోని వర్క్ షాప్ నందు పనిచేసి బదిలీపై రామగుండం-3 ఏరియాకు వెళ్తున్న డిజియం (ఇ అండ్ యం) విజయ శేఖర్ బాబును మంగళవారం ఏరియా ఉన్నతాధికారులు జియం కార్యాలయంలో శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో వారు చేసిన సేవలు మరువలేనివని, అలాగే పనిలో నీతిగా వ్యవహరించి అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. రామగుండం-3 ఏరియాలో ఇదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (సివిల్) రవి కుమార్, యస్ఇ (ఈ అండ్ యం) క్రిస్టఫర్, యస్ఈ (పర్చేజ్) దిలీప్ కుమార్, ఇతర అధికారులు డా. మల్లా రెడ్డి, ధనుంజయ రెడ్డి, మహేష్, యూసఫ్, నాగేశ్వరరావు, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని 26 వాహనాలు స్వాధీనం





**ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో నెంబర్ ప్లేట్ లేని 26 బండ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్లను అమర్చి ఫైన్లు వేసి పంపినట్టు పేర్కొన్నారు. ఇకపై వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనిమియా పూర్తి నిర్మూలనకు సహకరించాలి

**టేకులపల్లి, జూన్ 25, ప్రజాజ్యోతి:** సికిల్ సెల్ ఎనిమియా పూర్తి నిర్మూలనకు సహకరించాలని టేకులపల్లి మండల ఎంపీడీవో జి. రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా మహిళా శిశు దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు టేకులపల్లి సిడిపిఓ, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకున్నప్పుడే వ్యాధి నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. జూలై మూడో తారీకు వరకు జరిగే అవగాహన సదస్సులతో పాటు వ్యాధి నిర్ధారణకు జరిగే స్క్రీనింగ్ పరీక్షలను ఉపయోగించుకోవాలని కోరారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో ఈ వ్యాధిని గుర్తించడానికి వైద్య సిబ్బంది స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని గ్రామాలలో నిర్దేశిత వయసు ఉన్న ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవడానికి సహకరించాలని అంగన్వాడీ టీచర్లను కోరారు. జన్యుపరంగా సంభవించే ఈ రక్త సంబంధిత వ్యాధిని సమాజం నుండి నిర్మూలించడానికి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మనిషి రక్తంలోని ఎర్రరక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉండి శరీరంలోని అన్ని భాగాలకు పోషకాహారం ఆక్సిజన్ నిరంతరాయంగా కొనసాగుతుందని కానీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నవారి లో రక్తకణాలు కొడవలి ఆకారంలో ఉండి రక్తనాళాల గుండె రక్తం సాఫీగా ప్రవహించడానికి అవరోధం కలిగి ఉంటుందని ఇలాంటి వారిలో రక్తహీనత ఏర్పడి తరచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుందని ఆరోగ్యవంతులలో రక్తకణం జీవితకాలం 120 రోజులు అయితే ఈ వ్యాధి ఉన్నవారిలో 20 నుండి 25 రోజులేనని కాబట్టి తీవ్రమైన రక్తహీనత, కామెర్లు, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కీళ్లు నడుము చాతి నొప్పి, కాళ్లు, చేతుల వాపు, దృష్టి సమస్యలు, ఎదుగుదల సరిగా ఉండకపోవడం, గర్భధారణ సమస్యలు,గుండెపోటు వంటివి ఉంటాయని అన్నారు పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ గారు మాట్లాడుతూ ఈ వ్యాధికి సరైన మందులు లేవు. కాబట్టి గర్భధారణకు ముందే భార్యాభర్తలు సికెల్ సెల్ నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని ఈ వ్యాధిని తర్వాతి తరాలకు అందించకుండా ఉండడం ద్వారా సికిల్ సెల్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జేఎల్ గణేష్ గాంధీ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుంజ విజయ, ఐసిడిస్ సూపర్వైజర్లు అనురాధ, సక్కుబాయి, లక్ష్మి, నిర్మల, యశోద, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాపై రైతుల అభిప్రాయం సేకరించిన మంత్రి

**టేకులపల్లి, జూన్ 25, ప్రజాజ్యోతి:** రైతు భరోసా పథకం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల అభిప్రాయాలను సేకరించారు. మంగళవారం మండలంలోని కోయగూడెం క్లస్టర్ పరిధి ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి, కాబినెట్ సబ్ కమిటీ సభ్యులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. మండలంలోని రైతులను రైతు భరోస పథకానికి నియమ నిబంధనలు కుర్పు కొరకు రైతుల అభిప్రాయాలు సేకరించారు. రైతులు వారి అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తెలియజేశారు .ప్రతి రైతు వేదిక నుండి నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ సంచాలకులు వాసవి రాణి, ఇల్లందు, టేకులపల్లి మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# సీతమ్మ సాగర్ భూములకు నష్టపరిహారం చెల్లించాలి

**- రైతులకు సకాలంలో బ్యాంకులు రుణాలు ఇవ్వాలి**

**- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

**చర్ల, జూన్ 25, ప్రజాజ్యోతి:** చర్ల బిఎస్ రామయ్య భవన్లో సిపిఎం చర్ల మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు మచ్చా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వల్ల భూమి కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూ సేకరణ చట్ట ప్రకారం మార్కెట్ ధరను పరిగణలోకి తీసుకోకుండా నామ మాత్రమే పరిహార చెల్లించడం రైతులను మోసం చేసినట్టేనని సిపిఎం పార్టీ విమర్శించింది, భూ సేకరణ చట్టాన్ని రెవెన్యూ అధికారులు తూట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా భూ సేకరణ చట్ట ప్రకారం మార్కెట్ ధరలకు అనుకూలంగా నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. రైతులకు బ్యాంకు వారు సకాలంలో రుణాలు చెల్లించాలని, వ్యవసాయసీజన్ వచ్చిన రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పించుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు మెరుగైన సహాయ సహకారాలు అందించేందుకు కేటాయించాలని, వరద బాధితులకు ఎత్తైన ప్రదేశాలలో ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, హరినాగవర్మ తదితరులు పాల్గొన్నారు.




# 75 వేల మొక్కజొన్నల విత్తనాల పంపిణీ



**గుండాల, జూన్ 25, ప్రజాజ్యోతి** గత మూడు నెలల క్రితం గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం గ్రామంలో పదిమంది రైతుల యాసంగి మొక్కజొన్న చేనులు ప్రమాదవశాత్తు అగ్ని కెఆవుతి కాగా సుమారు ఐదు లక్షల నష్టం వాటిని ఈ క్రమంలోనే సంఘటన స్థలాన్ని సందర్శించిన వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు నష్టపోయిన రైతులందరికీ మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా అందిస్తామని మాట ఇచ్చి మాట ప్రకారం బైయర్ కంపెనీ, సింజంట ,ర్యాలీస్, కంపెనీ కావేరి సీడ్స్ ,అడ్వాంటా కంపెనీల ఆధ్వర్యంలో మంగళవారం గుండాల గ్రామంలో పోతిరెడ్డిగూడెం గ్రామ రైతులకు అందజేశారు వీటి విలువ సుమారు 75 వేల విలువఉంటుంది ఒక్కొక్కరైతుకు ఐదు ప్యాకెట్లు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు. కార్యదర్శి పుల్లకండ ఉపేందర్ రావు. కోశాధికారి అనుములు వెంకటేశ్వర్లు. వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మానాల నారాయణమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ నష్టపోయిన రైతులకు చేయూతన అందించాలని దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగమైన రామక్క మాట్లాడుతూ నష్టాల్లో ఉన్నరైతులకు బాసట గా నిలవడం రైతులకు మొక్కజొన్న విత్తనా లందించి అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో మానాల వీరన్న. మానాల ప్రభాకర్. తమిడిశెట్టి నాగరాజు. మానాల ప్రణీత్.. తవిడిశెట్టి రాంబాబు. అయితే శ్రీశైలం. అయితే నాగ మల్లయ్య. తాటికొండ వీరన్న. అయిత పూజిత్.. విత్తన కంపెనీలు పాల్గొన్నారు.

# ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటిన వైద్య సిబ్బంది



**గుండాల, జూన్ 25, ప్రజాజ్యోతి** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. ఔషధ మొక్కలైన తులసి, రణపాల, నేల ఉసిరి వంటి మొక్కలతో పాటుగా పొదవుగా పెరిగే మొక్కలు ములగ, చింత, వెలగ, కరివేపాకు, జామ, నేరేడు వంటి వివిధ జాతుల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పీ హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మనిష్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు మనకు ప్రాణవాయువులే కాకుండా వివిధ రకాలుగా తోడ్పాటునందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వారి సూచించారు. ఈ కార్య క్రమంలో హెచ్ వి పద్మ. ల్యాబ్ టెక్నీషియన్ రమేష్. ఎంటీఎస్ సత్యం, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, బిక్ష. ఏఎన్ఎంలు అరుణ, మంగ వేణి, ధనమ్మ, కమ ల, అనసూర్య, మీనా, ఎంఎల్ ఎచ్ పీ, మౌనిక, సంగీత, డిఈఓ సత్తిబాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతి




**భద్రాచలం, జూన్ 25, ప్రజా జ్యోతి** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎ ఎస్ ఆర్ కాలనీ మరియు అయ్యప్ప కాలనీలో రోడ్స్ మరియు డ్రైనేజ్ సమస్యల పై పిట్టల లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన కాలనీ వాసులు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండిశెట్టి కృష్ణమూర్తి,చాట్ల రవి,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర, కాలనీ వాసులు రమణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బలరాముడును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బూర్గంపహాడ్, జూన్ 25, ప్రజాజ్యోతి:**

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడుపోరిక బలరాం నాయక్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఢిల్లీ లోనివారి అతిథిగృహంనందు మర్యాద పూర్వకం గాకలిసిప్రత్యేక అభినందనలు తెలియజేసిన నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ భజన సతీష్ కుమార్

## మొక్కలు నాటిన వైద్య సిబ్బంది



**అశ్వారావుపేట, జూన్ 25, ప్రజాజ్యోతి:**

జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళ వారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు పలు ఆరోగ్య ఉప కేంద్రాలలో మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, ఉప కేంద్రాలలోనూ మొక్కలు నాటుతున్న మన్నారు. నానా టికీ పెరిగిపోతున్న పర్యావరణ కాలుష్యం మానవ ఆరో గ్యంపై ప్రభావం చూపుతుందని, మొక్కలు నాటడం వలన మన జీవన ప్రమాణాలు మెరుగవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. కృష్ణ దీపక్ రెడ్డి, హెచ్ సి విజయలక్ష్మి, ఎస్ యు ఓ వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ రాజు, హెచ్ఎస్ శ్రీనివాస్, ఎల్ టి శారద, పలువురు ఏఎన్ఎంలు, ఎమ్ఎల్ హెచ్ పిలు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన అవసరం.. సిడిపిఓ రోజారాణి

**- ర్యాలీ నిర్వహించే ప్రజలకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సిబ్బంది**



**అశ్వారావుపేట, జూన్ 25, ప్రజాజ్యోతి:**

సికిల్ సెల్ ఎనీమియా పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని సిడిపిఓ రోజా రాణి అన్నారు మండల పరిధిలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సికిల్ సెల్ ఎనీమియా పై ర్యాలీ నిర్వహించి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు రక్త వ్యాధి, ఇది బాధిత రోగి యొక్క మొత్తం జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఇది రక్తహీనతను మాత్రమే కాకుండా నొప్పి సంక్షోభాలను కలిగిస్తుందని ,పెరుగుదలను తగ్గిస్తుందన్నారు. ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు, కళ్ళు, ఎముకలు, మెదడు వంటి అనేక అవయవాలను ప్రభావితం చేస్తుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా సోకిన వ్యక్తులకు రక్తహీనత లక్షణాలు, అలసట, శ్వాస ఆడకపోవడం, చర్మం పసుపు రంగులోకి మారడం కళ్ళు తెల్లగా మారడం పిల్లలలో పెరుగుదల మందగించడం లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సౌజన్య, పద్మావతి ,స్వరాజ్యం, పలువురు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీ ఇస్తే....అమలు జరిగినట్టే..

**- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం..**

**- ఒకే విడతలో రూ.2లక్షల రుణమాఫీ చేయటం..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం... ఎమ్మెల్యే జారే**




**అశ్వారావుపేట, జూన్ 25, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ ఏదైనా హామీ ఇస్తే ఎన్ని కష్టనష్టాలు వచ్చినా అమలు జరిగినట్టేనని రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని అశ్వారావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే జారే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారని, ప్రతిపక్షాలు ఈ హామీపై అనేక విమర్శలు చేశాయని కానీ ఆగస్టు 15 తేదీలోపు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్నయన్నారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల నుంచి విద్యార్థిని అదృశ్యం!

**- ఇల్లందులో ప్రత్యక్షం**

**- తల్లిదండ్రులకు అప్పగించిన ప్రిన్సిపాల్**



**బూర్గంపహాడ్, జూన్ 25, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల నుంచి విద్యార్థిని అదృశ్యమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మండలకేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలోఐదోతరగతిచదువుతున్న లౌక్యశ్రీ మంగళవారం ఉదయం పాఠశాల నుంచి అదృశ్యం అవడం తో గమనించిన పాఠశాల సిబ్బంది. ప్రిన్సిపల్ కుసమాచారంఅందించారు. ఆయన విద్యార్థిని తల్లిదండ్రులను అప్రమత్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోజు లాగానే ఉదయం విద్యార్థినీలను అందరిని కాలకృత్యాలు తీర్చుకొని అందరినీ గమనిస్తున్న సమయంలో విద్యార్థిని అదృశ్యమైన విషయం సిబ్బంది గ్రహించి ఆందోళన వెతిక సాగారు. విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విద్యార్థిని కోసం గాలిస్తున్న సమయంలో ఇల్లెందు బస్టాండులో కనిపించడంతో ఒకసారిగా ఊపిరి పిలుచుకొని పాఠశాల ప్రిన్సిపాల్‌కు సమాచారంఅందించారు. దీంతో విద్యార్థిని కుటుంబసభ్యులు బాలికను పాఠశాలకు తీసుకువచ్చారు. అనంతరం విద్యర్థినిని ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విషయం పాఠశాల ప్రిన్సిపల్ తాతారావు నీ సంప్రదించ గా గుండాల మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని నాలుగు రోజుల క్రితం పాఠశాలలో చేరిందని ప్రిన్సిపల్ తాతారావు తెలిపారు. విద్యార్థిని ఆచూకీ లభ్యమవడంతో ఫిర్యాదు ఉపసంహరించుకున్నట్లు తెలిపారు.

## లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**బూర్గంపాడు, జూన్ 25 ప్రజాజ్యోతి**

మూడు సంవత్సరాల చిన్నారిపై లైంగిక అత్యాచారం చేసిన మూరు?డిని కఠినంగా శిక్షించాలని మండలంలోని సారపాక కూడలి నందు ఐద్వా మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, దిశ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని సారపాక లోని గాంధీ నగర్ లో చిన్నారిపై అత్యాచారం చేసిన ఝూర?ండ్ కు చెందిన కుందల్ కు జీవితాంతం బయటికి రాకుండా అధికారులు ఆ రకమైన కేసులు పెట్టాలని అన్నారు. చిన్నారిపై జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎస్ కే అబిదా, జ్యోతి, రాధా , కౌవులూరి నాగమణి, మరియమ్మ, దిశా కమిటీ సభ్యులు అన్నపూర్ణ, అనిత, సుజాత , శారద, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి లైంగిక దాడిని ఖండించిన సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి



**బూర్గంపహడ్, జూన్ 25, ప్రజాజ్యోతి:**

మూడేళ్ల చిన్నారి పై లైంగిక దాడి ఘటనపై కఠినంగా శిక్షించాలని సూచించిన సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి. అటువంటి దుండగుడికి కఠిన శిక్ష విధించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను. దుండగుడి పై కఠిన శిక్ష అమలుచేసి ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా తగిన చర్యలు చేపట్టలని అన్నారు.